సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
గురువారం | 21 డిసెంబర్ 2023 | పేజీలు 8

## జగనన్న పుట్టినరోజు సందర్భంగా
## శ్రీకాళహస్తి శాసన సభ్యులు పాటను విడుదల భారత అత్యున్నత క్రీడాకారులు
**- శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**


పాటను విడుదల చేస్తున్న బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**
ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం పాటను తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో భారత్ అత్యున్నత క్రీడాకారులు టీమిండియా క్రికెటర్ అంబటి రాయుడు, ఇండియన్ బ్యాట్మెంటన్ ప్లేయర్ పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్, ఇండియన్ ఆర్చర్ జ్యోతి సురేఖ, డీఫ్ ఇండియన్ టెన్నిస్ ప్లేయర్ జఫ్రిన్ షేక్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చేతులు మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌కు అవమానం
**తొలి సమావేశమే కోరం లేక వాయిదా**
**బీసీ మహిళ అని చిన్న చూపు**



**పలమనేరు మేజర్ న్యూస్**
నా బీసీ, నా ఎస్సీ, నా మైనారిటీ, నా ఎస్టి అని రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఊదర గొడుతున్న నేపథ్యంలో చిత్తూరు జిల్లాలోని పలమనేరు మున్సిపల్ చైర్ పర్సన్ కు తీవ్ర అవమానం ఎదురైంది. 2లో...

## 9వ రోజు చేరిన అంగన్వాడీల సమ్మె
**సమస్యలు పరిష్కరించే వరకు**
**సమ్మెను విరమించేది లేదని చెబుతున్న అంగన్వాడీలు**

**చంద్రగిరి మేజర్ న్యూస్:**
అంగన్వాడీ కార్యకర్తల రాష్ట్ర వ్యాప్త సమ్మె 9వ రోజు (బుధవారం) కొనసాగుతుంది. చంద్రగిరి పట్టణములో అంగన్వాడీలు రోజుకు ఒక రకంలో తమ నిరసనను తెలుపుతున్నారు. రోడ్లపై భిక్షాటన చేపట్టారు. వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీ కేంద్రాలను తాళాలు పగలగొట్టినా, బెదిరింపులకు గురిచేసినా, రాజకీయ ఒత్తిడిలు 2లో...

## మీ సేవకుడిగా వచ్చి ఆశీర్వదించండి
**కొండంత అండగా ఉంటా..! - ఎమ్మెల్సీ భరత్**

**కుప్పం,మేజర్ న్యూస్:**
కుప్పం ప్రజలకు సేవ చేయటానికి సేవకుడిగా వచ్చ ఆశీర్వదించండి.. కొండంత అండగా ఉంటానని ఎమ్మెల్సీ భరత్ కోరారు.కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి..కార్యక్రమంలో 2లో...



# తెలుగు నేల దద్దరిల్లేలా
# లోకేష్ యువగళం- నవశకం
**- యువగళం.. కుప్పంలో తొలి అడుగు**



**కుప్పం,మేజర్ న్యూస్:**
కుప్పంలో మొదలైన లోకేశ్ యువగళం పాదయాత్ర పలమనేరు, పూతలపట్టు, చిత్తూరు, జీడీనెల్లూరు, నగరి నియోజకవర్గాల మీదుగా 17 రోజులు సాగి.. తిరుపతి జిల్లాలోకి ప్రవేశించింది. రెండో విడతలో పులిచెర్ల మండలంలో ప్రవేశించి రెండు రోజుల పాటు సాగింది. అనంతరం పీలేరులో అన్నమయ్య జిల్లాలోకి ప్రవేశించింది. మొత్తంగా 19 రోజుల పాటు సాగిన పాదయాత్రలో వైసీపీ ప్రభుత్వం లోపాలను ఎత్తి చూపుతూ, టీడీపీ అధికారంలోకి వస్తే పరిష్కరించే సమస్యలు, చేపట్టే అభివృద్ధి గురించి లోకేశ్ వివరించారు. ప్రత్యర్థులకు సెల్ఫీ చాలెంజ్‌లు విసిరారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఓచోట భారీ సభ ఏర్పాటు చేసి స్థానిక ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలను ఎత్తి చూపారు.రాష్ట్ర వ్యాప్తంగా 2,028 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3,132 కిలోమీటర్లు సాగిన లోకేశ్ యువగళం పాదయాత్రకు కుప్పంలో తొలి అడుగు పడింది. జనవరి 6లో...



## జోరుగా నకిలి విత్తనాల
# విక్రయం

వార్త 2లో

- చందన ట్రేడర్స్‌లో నకిలీ విత్తనాలు విక్రయం
- నాసిరకం విత్తనాలు-నట్టేట ముసుగుతున్న రైతన్నలు
- మొలకెత్తని విత్తనాలు రైతు కష్టం మట్టి పాలు
- రైతులపై విత్తన దుకాణదారుడి దౌర్జన్యం
- దిక్కున్న చోట చెప్పుకో... చేతనయ్యింది చేసుకో
- వ్యవసాయ శాఖ అధికారి నిర్లక్ష్యం రైతులకు శాపం
- నకిలీ విత్తనాల విక్రయం పట్టించుకోని వ్యవసాయ అధికారి
- దుకాణాన్ని ముట్టడించిన రైతులు




సూర్య

గురువారం
21 డిసెంబర్2023

## మున్సిపల్ చైర్ పర్సన్‌కు...





(మొదటిపేజీ తరువాయి)

. వివరాల్లోకి వెళ్తే చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపల్ చైర్ పర్సన్ సీటును రెండున్నర ఏళ్ళు ఒకరు మరో రెండున్నర ఏళ్ళు మరొకరు ఉండేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నవంబర్ 16న ప్రస్తుత చైర్ పర్సన్ చాముండేశ్వరి ప్రమాణ స్వీకారం చేశారు. తొలి సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేయగా సమావేశానికి సొంత పార్టీ కౌన్సిలర్లే గైర్హాజరు అవ్వడంతో కౌన్సిల్ సమావేశం వాయిదా పడింది. ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి కౌన్సిల్ సమావేశం అర్ధవంతంగా వాయిదా పడడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సొంత పార్టీ కి చెందిన 24 మంది కౌన్సిల్ సభ్యులు ఉండగా కోరమ్ లేక కౌన్సిల్ సమావేశం వాయిదా పడడం పై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై చైర్ పర్సన్ భర్త కౌన్సిలర్ మండి సుధా మాట్లాడుతూ... పలమనేరు మున్సిపల్ పరిధిలో 26 మంది కౌన్సిలర్లు ఉండగా వారిలో 24 వార్డుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందని తెలిపారు. కోరం లేక కౌన్సిల్ సమావేశం వాయిదా పడిందని తెలిపారు. ఈ అంశానికి సంబంధించి ఎమ్మెల్యే వెంకటే గౌడ, రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు కావాలనే హాజరు కాలేదని పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. ఓబీసీ మహిళా చైర్ పర్సన్ కు వైసీపీలో దక్కే గౌరవం ఇదేనా అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

## 9వ రోజు చేరిన...



(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్న సడలని సంకల్పంతో సమ్మెను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అంగన్వాడీలు హెచ్చరిస్తున్నారు. చంద్రగిరిలో బుధవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఖాళీ స్థలములో అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రియదర్శిని మాట్లాడుతూ, ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని, బడ్జెట్ ను పెంచాలని ,మహిళా సాధికారతను ప్రభుత్వాలు నిరూపించుకోవాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు పరిష్కరించకపోతే సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ జిల్లా కార్యదర్శులు వాణిశ్రీ ,నాగరాజ, సుభాషిని, అంగన్వాడి వర్కర్లు ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### 27 న కాణిపాకం వరసిద్ధుని హుండీ లెక్కింపు

ఐరాల,(మేజర్ న్యూస్)

ఈనెల 27 వతేది బుధవారం ఉదయం 7 గంటలకు కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆస్థాన మండపం లో స్వామివారి హుండీ కానుకలను లెక్కిస్తున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమానికి ఆలయ సిబ్బంది,ఆలయ అధికార్లు, బ్యాంక్ అధికార్లు సకాలంలో పాల్గొనాలని వారు కోరారు.

## మీ సేవకుడిగా వచ్చి....






(మొదటిపేజీ తరువాయి)

భాగంగా బుదవారం మున్సిపాలిటీలోని ఒకటి, రెండు, మూడు, నాలుగు సచివాలయకు గాను అదేవిధంగా 16వ వార్డు, 17, 18, 19, 20, 21,22, 23, 24,మరియు 4 వ వార్డు కమతమురు వార్డులకు సంబంధించి బుదవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.నాలుగు సచివాలకి సంబంధించిన ఈ కార్యక్రమం ఆయా వార్డు కౌన్సిలర్లు మరియు ఇన్చార్జిల ఆధ్వర్యంలో నిర్వహించారు.నాలుగు సచివాలయకి సంబంధించిన అభివృద్ధి పనులు ఎంత మొత్తం అయిందో దాని యొక్క బోర్డును ఆవిష్కరించడం జరిగింది.అదే విధంగా కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్, వైస్ చైర్మన్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుప్పం ఇంచార్జ్ జిల్లా అధ్యక్షులు చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ హాజరయ్యారు. జె సి ఎస్ జిల్లా కన్వీనర్ భరత్ కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ ఇన్ని సంక్షేమ పథకాలను ప్రజల కోసం ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలందరూ ఆశీర్వదించి మళ్లీ ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మీ అందరిని కోరారు. కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా తను పోటీ చేయుచున్నాను అనీ.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని.. తనను మీ బిడ్డగా అన్నగా తమ్ముడుగా భావించి తనకు ఒక్క ఛాన్స్ ఇవ్వమని అందరిని సవినయంగా వేడుకుంటున్నాను తెలిపారు. డా. సుధీర్ గారు మాట్లాడుతూ కీర్తిశేషులు ఐఏఎస్ రిటైర్డ్ చంద్ర మౌళి గారి కుమారుడైన భరత్ గడిచిన ఐదు సంవత్సరాల నుండి మనకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండి అన్ని అభివృద్ధి కార్యక్రమా లలో ముందుండి నడిపిస్తున్నారు అటువంటి నాయకుడిని మనం గెలిపించుకుంటే మనకు ఎల్లవేళలా మనకు అందుబాటులో ఉంటారు అని తెలిపారు. ఇటువంటి నాయకున్ని మనం గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న నాయకులు అతీరత మహారథితులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జోరుగా నకిలీ విత్తనాల విక్రయం

వి.కోట మేజర్ న్యూస్:



వి.కోట మండలం వాణిజ్య పంటలకు ప్రసిద్ధి వివిధ రకాల పంటలు భారీ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఇదే అదునుగా నకలి వ్యాపారులు పెట్రేగిపోతున్నారు.రైతులు అవసరాలను సొమ్ము చేసుకుంటున్నారు నకిలీ విత్తనాలు అంటగట్టి జోబీలు నింపుకుంటున్నారు.రైతుల జోబీలుకు కన్నం వేస్తున్నారు.ఈ క్రమంలో వి.కోట పట్టణం చందన ట్రేడర్స్ విత్తన దుకాణం నకిలీ విత్తనాలకు అడ్డాగా మారింది.గాండ్లపల్లికి చెందిన రైతులు స్వీట్ కాన్ పంట సాగు చేయాలని విత్తనాలు కోసం ఆశ్రయించారు.మంచి విత్తనాలు నాణ్యమైన విత్తనాలు మంచి దిగుబడి వస్తుందని రైతులు మభ్యపెట్టి 14 వేల రూపాయలకు 6 కిలోల విత్తనాలను రైతుకు విక్రయించాడు. దుకాణదారుడు రైతుకు విక్రయించాడు.సాగకు సిద్ధం చేసుకున్న పొలంలో విత్తనాలు రైతు విత్తాడు 10రోజులు గడిచిన మొలకు ఎత్తలేదు దీంతో దుకాణదారున్ని సంప్రదించి విన్నవించాడు. విషయం బయటకు చెప్పవద్దని ఉచితంగా విత్తనాలు ఉచితంగా ఇస్తానని నమ్మబలకాడని రైతు తెలిపాడు.మరో 10 రోజులు గడిచింది విత్తనాలు ఇవ్వలేదు మరోమారు జరిగిన నష్టాన్ని నిలదీశాడు దీంతో నీ చేత ఏమైతే అది చేసుకో నీకు దిక్కున చోట చెప్పుకో విత్తనాలు ఇచ్చేది లేదు అని రైతుపై దౌర్జన్యం చేశాడు.జరిగిన విషయాన్ని గ్రామంలోని రైతులకు బాధితుడు చేరువేశాడు.దీంతో రైతులు బుధవారం చందన ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ముట్టడించారు. రైతుకు జరిగిన అన్యాయాన్ని నిలదీశారు. రైతులను మోసం చేస్తున్న దుకాణ దారుడి తీరును ఎండగట్టారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దుకాణా దారుడు రైతులను మభ్యపెట్టి నకిలీ విత్తనాలతో వ్యాపారం చేస్తున్నాడని దుకాణా దారుడుపై వ్యవసాయ శాఖ అధికారి కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఇంతకుముందే.ఈ దుకాణదారుడు నకిలీ విత్తనాలతో పలువురు రైతులను నట్టేట ముంచిన వ్యవసాయ శాఖ అధికారి పట్టించుకోకపోవడంతో నకిలీ విత్తనాలతో పెట్రేగిపోతున్నాడని రైతులు వాపోతున్నారు.విత్తనాలను పరీక్షించాల్సిన వ్యవసాయ శాఖ అధికారి మామూలు మత్తులో అటువైపు కన్ను ఎత్తి చూడటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.అధికారి నిర్లక్ష్య జాడ్డం రైతులకు శాపంగా మారిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బాధ్యత రైతు మాట్లాడుతూ పొలం దుక్కులు,ఎరువులు,విత్తనాలకి కూలీలు తదితర ఖర్చులకు గాను 4ఎకరాలకు సుమారుగా రూ1 లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టానని నకిలీ విత్తనాలతో మునిగిపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు.వ్యవ సాయ అధికారికి రైతులు విన్నవించుకున్నా కూడా పట్టించుకునే పాపానికి పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నకిలీ విత్తనాల తో రైతులతో చెలగాటం ఆడుతున్న దుకాణదారుడుపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నారు.



## పాడిరైతులకు అండగా... జగనన్న పాలవెల్లువ

గంగవరం మేజర్ న్యూస్ డిసెంబర్ 20

రాష్ట్రంలోని అన్ని రంగాలను ఆదుకొని అభివృద్ధి పథంలో నడిపించిన జగనన్న పాడి రైతులకు కూడా పాల వెల్లువ అనే పథకం ద్వారా అండగా నిలిచాడని పలమనేరు శాసనసభ్యులు ఎన్ వెంకయ్య గౌడ పేర్కొన్నారు.మండలంలోని కల్లుపల్లి సచివాలయం నందు మరియు కలగటూరు సచివాలయం నందు సుమారు రూ.36లక్షల వ్యయంతో "జగనన్న పాలవెల్లువ" కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూజగనన్న పాల వెల్లువ తో పాడి రైతుల్లో వెల్లివిరిసిన దరహాసం.. పాడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తూ జగనన్న పాల వెల్లువ పథకం కింద అమూల్‌తో ఒప్పందం వల్ల లీటర్ పాలకు రూ 20 వరకు అదనంగా ఆదాయం. మధ్య దళారీలు, కమీషన్ ఏజెంట్లకు స్వస్తి పలుకుతూ ప్రతి 10 రోజులకు ఒకసారి అక్కచెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు జమ చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోటి వెంకటరమణ, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రహ్లాద, కన్వీనర్ మోహన్ రెడ్డి, జడ్పీటీసీ పార్వతిచంద్రప్ప, భారతిమహేష్, సచివాలయ కన్వీనర్ కేశవరెడ్డి, పంచాయతీ కన్వీనర్ నల్లపరెడ్డి, యువ నాయకుడు సుమంత్(నాని ), జమీర్ భాష, బాబు, బాబురెడ్డి, చరణ్, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన గ్రానైట్ లారీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గ్రానైట్ రాయిని నింపుకొని వెళుతున్న లారీ అదుపు తప్పింది. స్థానికుల వివరాలు మేరకు వెదురుకుప్పం మండలం దేవలంపేట సమీపంలో మలుపు వద్ద బుధవారం గ్రానైట్ రాయిని నింపుకుని వెళుతున్న లారీ అదుపుతప్పి వ్యవసాయ పొలంలోకి వెళ్ళింది. ఆ సమయంలో రోడ్డు వెంట రాకపోకలు ఎదురుగా రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిపోయిందని స్థానికులు తెలిపారు. లారీ అతివేగమే ఇందుకు కారణమని పలువురు అంటున్నారు.


వ్యవసాయ పొలంలోకి దూసుకు వెళ్లిన గ్రానైట్ లారీ

## కౌశల్ 2023 జిల్లా స్థాయి మెయిన్స్




**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ డైట్‌లో కౌశల్ ,2023 కార్యక్రమాన్ని ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా నుంచి 36 స్కూల్ క్విజ్ కి 20 స్కూళ్ళు పోస్టర్ కి మొత్తం 130 మంది విద్యార్థులు మరియు 65 మంది ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది ఈ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు మొదటి స్థానంలో ఎంపీసీ స్కూల్ సదుం జిహెచ్ఎస్ చిత్తూర్ మరియు రాష్ట్రస్థాయి పోస్టర్ ప్రజెంటేషన్కు జడ్పీహెచ్ఎస్ పుదుపేట నగిరి జెడ్ పి హెచ్ ఎస్ 49 కొత్తపల్లి మీటర్ సెలెక్ట్ కావడం జరిగింది సెలెక్ట్ అయినటువంటి స్కూళ్లకు మెమెంటోస్ ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ప్రభాకర్ రాజు,చంగల్ రాజు, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, మనోజ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## 9వ రోజు భిక్షాటనతో నిరసన తెలిపిన అంగన్వాడీలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:**
9 రోజు అంగన్వాడీలు పలమనేర్ ఐసిడిఎస్ కార్యాలయం ముందు బుధ వారం భిక్షాటనతో నిరసన కార్యక్రమం చేపట్టారు చేస్తున్న సమ్మె బిక్షాటన తో తొమ్మిదో రోజులు గడుస్తున్న సందర్భంగా ప్రభుత్వానికి బుద్ధి వచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. యూనియన్ నాయకులు ఓబుల్ రాజు, గిరిధర్ గుప్తా, శాంతి, సరస్వతి, పద్మమ్మ, చిలకమ్మా, లక్ష్మి, జానకి, డివి మునిరత్నం, మంజునాథ్ మాట్లాడుతూ ఎనిమిది రోజులు సమ్మె చేస్తున్నప్పటికీ అంగన్వాడి వాళ్ల విషయంలో ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి అంగన్వాడీలకు కనీసం వేతనం ఇరవై ఆరువేల రూపాయలు, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రాట్యూటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ లక్షల రూపాయలు, వయోపరిమితి 50 సంవత్సరాలు, ఎఫ్ఆర్ రద్దు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చేయాలని, మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా అమలు పరచాలని, అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలకొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు, సమరశీల, అంగన్వాడి వర్కర్ సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు.."వైఎస్సార్ మెగా జాబ్ మేళా" చక్కటి వేదిక

**- చంద్రగిరిలో విజయవంతంగా ముగిసిన జాబ్ మేళా - తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి - 33 మల్టీ నేషనల్ కంపెనీలు హాజరు.**
**- 4,300 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 1,306 మందికి ఆఫర్ లెటర్లు అందజేత - ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు**
**- జాబ్ మేళా సందర్శించిన ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన " వైఎస్సార్ మెగా జాబ్ మేళా" చక్కటి వేదికగా నిలిచింది. సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా.. బుధవారం చంద్రగిరి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మాస్ సంస్థ, ఏపీఎస్ఎస్ డిసి సౌజన్యంతో చేపట్టిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. మేళాకు భారీ స్థాయిలో నిరుద్యోగ యువత తరలివచ్చింది. 4,300 మంది నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకోగా, అక్కడికక్కడే 1,306 మందికి నియామక పత్రాలు అందజేశారు. మిగతా వాళ్ళకి తర్వాత కాల్ లెటర్స్ పంపించనున్నారు.

**ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రశంసలు :** ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి జాబ్ మేళాను సందర్శించారు. ఏర్పాట్ల పట్ల ప్రశంసించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో తిరుపతి రూరల్, చంద్రగిరి, ఆర్సీ పురం, పాకాల, చిన్నగొట్టిగల్లు, యర్రావారి పాలెం మండలాల నుంచి విచ్చేసిన ఉద్యోగార్థులు జాబ్ మేళాకు హాజరయ్యారు. పక్క నియోజకవర్గాల నుంచి కూడా పలువురు విచ్చేశారు. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉంటూ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.

**సీఎం కృషితో :** సిఎం జగన్ కృషితో రాష్ట్రంలో





నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని ఉద్యోగాలే కాదు ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చంద్రగిరిలో ఇన్ని కంపెనీలు ఒకే చోటకు ఒకేసారి రావడం, 3,500 మందికి అవకాశాలు కల్పించడం అసాధారణమైన అంశంగా పేర్కొన్నారు.

**మల్టీ నేషనల్ కంపెనీలు :** కార్బన్, ఎవర్ గ్రీన్ సెక్యూరిటీ సర్వీసెస్, శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ, అపోలో ఫార్మసీ, వెక్షిత్ టెక్నాలజీ, ఎస్బీఐ పేమెంట్స్, డిమార్ట్, అమర రాజ, నవ భారత ఫెర్టిలైజర్, టెలీ ఫర్ఫార్మన్స్, పేటీఎం, ఎలక్ట్రోస్టీల్, మల్లాడి డ్రగ్స్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, వీల్స్ ఇండియా, శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్, తిరుమల ఆటో మోటివ్స్, ముత్తూట్ గ్రూప్, శ్రీరామ్ చిట్స్, కున్ ఎరోస్పేస్, డైకిన్ ఎయిర్ కండీషనింగ్, బ్లూ స్టార్, ఆసియన్ ఆటో పార్ట్స్, టీవీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్వీ డిఫెన్స్ అకాడమీ తదితర కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన యువతకు రూ.18 వేల నుంచి రూ.50 వేల వరకు జీతభత్యాలు ఉంటాయన్నారు. ఉద్యోగాలలో చేరిన తరువాత పని అనుభవముతో భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మొత్తంలో జీత భత్యాలు సంపాదించుకునే అవకాశం ఉందన్నారు. ఉద్యోగాలు పొందిన యువత తుడా ఛైర్మెన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

**రక్తదాన శిబిరం :** సీఎం జగన్ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లాస్థాయి కౌశల్-2023 ప్రతిభాన్వేషణ పోటీలు



**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు శ్రీ విద్యాడిగ్రీ కాలేజీ నందు జిల్లాస్థాయి కౌశల్-2023 ప్రతభాన్వేషణ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా డా.వి.శేఖర్ ఆదేశాలమేరకు జిల్లా కౌశల్ కోఆర్డినేటర్ ధనంజయులు అధ్వర్యంలో కౌశల్ క్విజ్ మరియు పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలలనుండి ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనివర్సిటీ జువాలజీ ప్రొఫెసర్ డా.రాజశేఖర్, పుత్తూరు తిరుమల రాజు, నారాయణవనం ప్రభాకర్ రాజు , జిల్లా సైన్స్ అధికారి భానుప్రసాద్, జిల్లా అకడమిక్ సైన్స్ కోఆర్డినేటర్ కోదండపాణి, శ్రీవిద్య డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ జి.ఉమామహేశ్వర్, ప్రిన్సిపాల్ మాణిక్యం తదితరులు పాల్గొని విద్యార్థులకు శాస్త్రీయ వైఖరులు కల్గిఉండాల్సిన ఆవశ్యకతను గురించి వివరించారు.కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సహకారం అందించిన కోఆర్డినేటర్స్ కి మెమెంటోలు బహుకరించారు. ముగింపు సమావేశానికి విచ్చేసిన వి .శేఖర్ విజేతలైన విద్యార్థులను అభినందించి, వారికి నగదు బహుమతులు, షీల్డ్స్ మరియు సర్టిఫికేట్స్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో మేకల సుబ్రహ్మణ్యం మరియు డైట్ అధ్యాపకులు బి.చెంగల్రాజు ఆపస్ నాయకులు మంజునాథ్, నాగరాజు పాల్గొన్నారు. క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుప్పం బాదురు, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేపగుంట, తృతీయ బహుమతి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల తడ విద్యార్థులు గెలుపొందారు. పోస్టర్ ప్రెజెంటేషన్ జనరల్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొర్లగుంట విద్యార్థిని వకుల హాసిని ప్రథమ బహుమతి, ఎల్ ఏ సాగరం విద్యార్థి శామ్యూల్ ద్వితీయ బహుమతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాపానాయుడు పేట విద్యార్థి ఎం. విద్య తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. కాంట్రిబ్యూషన్ టు సైన్స్ పోస్టర్ విభాగంలో ప్రథమ బహుమతి ఏ పీ ఎస్ ఆర్ డబ్ల్యు.ఎస్ సూళ్లూరుపేట విద్యార్థి జీ కీర్తి ప్రథమ బహుమతిని, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ద్వితీయ బహుమతిని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు జి. నికిత తృతీయ బహుమతిని గెలుపొందారు. విజేతలకు గౌరవ తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.శేఖర్ బహుమతులు మెమొంటోలు సర్టిఫికెట్లు అందించి విజేతలను అభినందించారు.

## నాగయ్య ఆశయ సాధన కోసమే షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు - మల్లికార్జున రెడ్డి




**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** దళితుల ఆశయ సాధన కోసం శ్రమిస్తూ దళిత జనోదరణ నాయకుడిగా ఎదిగిన నాగయ్య ఆశయ సాధన కోసం షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఏర్పాటు చేశామని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ దళితులు అంటరాని వారిగా దేవాలయాల్లో ప్రవేశం లేని నాటినుండి తిరుపతిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేంతవరకు నాగయ్య తన వంతు బాధ్యతగా దళిత జనోదరణకు అహర్నిశలు శ్రమించారన్నారు. 1996లో నాగయ్య సేవలు గుర్తించిన అప్పటి జిల్లా కలెక్టర్ అంబేద్కర్ రత్న బిరుదులు ఇచ్చారన్నారు. నాగయ్య సేవలను కొనసాగించడానికి డాక్టర్ కే నాగయ్య షెడ్యూల్డ్ కుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేశామని ఆసక్తిగల దళిత యువత నాగయ్య ఆశయ సాధన కోసం చేసే కార్యచరణలో భాగం కావాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



**పెనుమూరు, మేజర్‌న్యూస్:**
ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెనుమూరు తహసిల్దార్ కళావతి ఉన్నారు. బుధవారం పెనుమూరు మండలం కేంద్రంలోని లీలావతి గ్యాస్ ఏజెన్సీ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని 18 మంది నిరుపేద కుటుంబీకులకు ప్రధాన్ మంత్రి ఉజ్వల గ్యాస్ స్టవ్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. సందర్భంగా నిర్వాహకులు లీలావతి, ఢిల్లీ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అపరిశుభ్రమైన వంట ఇంధనం మరణాలకు కారణమవుతుంది, ఇవి ఎక్కువగా గుండె జబ్బులు, స్ట్రోక్, క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల కారణంగా సంభవిస్తాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఎల్. పి .జి కనెక్షన్‌లను అందించడం వల్ల దేశంలో వంటగ్యాస్‌పై సార్వత్రిక లభిస్తుంది. ఎల్. పి .జి కనెక్షన్‌లు,శుభ్రమైన వంట ఇంధనం వంట సమయం, శ్రమను తగ్గించగలవు భారతదేశంలోని చాలా ప్రాంతాలలో, వంట చేయడం అనేది మహిళలే భుజాలకెత్తుకునే బాధ్యత అనే అంశంలో మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం నిరుపేద కుటుంబాలకు ఒక వారం అని వారన్నారు. కార్యక్రమంలో లీలావతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు లబ్ధిదార మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 23 న కాణిపాకంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**ఐరాల, మేజర్‌న్యూస్:**
ఈనెల 23 వతేది శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించు కొని కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి అనుబంధ అలయమైన శ్రీ వరదరాజులు స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్,ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశులు ఒకప్రకటనలో తెలిపారు. ఈసందర్బంగా స్వామివారికి ప్రత్యేక పూజలు,పుష్ప అలంకరణ, అభిషేకం నిర్వహించనున్నారని తెలిపారు. ఈ స్వామివారి వైకుంఠ ఏకాదశి వేడుకలో పలువురు భక్తులు,ఆలయ ఉభయదార్లు,పరిస గ్రామస్థులు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## రొంపిచర్లలో పుంగునూరు నియోజకవర్గ అభ్యర్థి
## చల్లా బాబు రెడ్డికి ఘనంగా జన్మదిన వేడుకలు



**కల్లూరు మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లాలో పుంగునూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి అలియాస్ బాబు రెడ్డి జన్మదిన వేడుకలు పుంగనూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉమ్మడి జిల్లా ప్రతి మండలం నుండి బాబు రెడ్డి అనుచరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి రొంపిచర్ల క్రాస్ మార్గంలో ఆయన స్వగృహం నందు చెల్లా రామచంద్రారెడ్డికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రజలకు ,నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు మార్గంలో జెసిపి యంత్రాలతో గజ పూలమాలను ఏర్పాటుచేసి చల్లా బాబు రెడ్డి జన్మదిన సందర్భంగా పూలమాలలు వేయడం జరిగింది. చల్లా బాబు రెడ్డి జన్మదినం సందర్భంగా తరలి వచ్చిన వేలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. 2024 లో జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి సాధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పుంగనూరు ఇంచార్జ్ గంగాధరం, పీలేరు టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి ,అమర్నాథ్ రెడ్డి నియోజకవర్గం లోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొమ్మిదో రోజుకు అంగన్వాడీల సమ్మె

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం స్థానిక శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు, ఐఎఫ్టీయూ అనుబంధ సంఘాలు అంగన్వాడీ నాయకులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం తొమ్మిదోరోజుకు చేరుకుంది. వీరికి సంఘీభావం తెలియజేసిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం తొమ్మిది రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలంటే జగన్ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో దీన్నిబట్టే తెలుస్తోందన్నారు. ఎన్నికల ముందు జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అధికారం చేపట్టాక గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. ఈ రోజు హామీలను అమలు చేయమంటే అంగన్వాడీ కేంద్రాలను పగలగొట్టించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం పగులగొడుతోంది అంగన్వాడీ కేంద్రాలను కాదు అంగన్వాడీల గుండెలనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం దిగిరాకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, పుష్ప, సౌజన్య, సక్కుభాయమ్మ, స్వర్ణ, రాజా తదితరులు పాల్గొన్నారు.



# 26 వతేది వంగవీటి మోహన రంగ విగ్రహావిష్కరణ

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**
ప్రజా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగ వర్ధంతి సందర్భంగా ఈనెల 26 వతేదీ వంగవీటి మోహన రంగ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మిక నాయకుడు, ప్రజా నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగ విగ్రహన్ని ఈనెల 26వ తేదీన శ్రీకాళహస్తిలో ఆవిష్కరిస్తున్నట్లు దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. పేదల పక్షపాతి కార్మిక వర్గ నాయకుడైన వంగవీటి మోహన రంగ విగ్రహాన్ని శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేయాలని జూన్ లో రంగా జన్మదినం సందర్భంగా నిర్ణయం మేరకు బలిజ సంఘం ఆధ్వర్యంలో విగ్రహా ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ రోడ్డులో దక్షిణ కైలాస నగర్ కు వెళ్లే సర్కిల్ వద్ద వంగవీటి మోహన రంగ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటలకి స్వర్గీయ వంగవీటి మోహన రంగ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేతులు మీదుగా నిర్వహిస్తున్నామని, పార్టీలు, కులాలుకు అతీతంగా రంగా అభిమానులు అందరూ తరలి రావాలని దేవస్థానం చైర్మన్ పిలుపునిచ్చారు. విగ్రహం ఏర్పాటు చేస్తున్న ఏరియా హాస్పిటల్ రోడ్ లోని సర్కిల్ వద్ద విగ్రహా ఏర్పాటు పనులను దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు బలిజ సంఘం నాయకులతో కలిసి పరిశీలన చేశారు. విగ్రహాన్ని ఏర్పాటు ఆ ప్రాంతం ఆకర్షణయంగా తీర్చిదిద్దడం పై చర్చించారు. అదేవిధంగా వంగవీటి మోహనరంగా గారు మరణించి సుమారు 35 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు స్మరించుకుంటూ జయంతులు, వర్ధంతులు చేసుకుంటున్నారంటే అతని సామాజిక సేవే అని చెప్పక తప్పదు. కులాలకూ, మతాలకూ, వర్గాలకూ, వర్ణాలకూ అతీతంగా ఎదిగిన వ్యక్తి. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు పూల కృష్ణమూర్తి, పొలస్వామి స్వర్ణ మూర్తి,ఉపు కృష్ణయ్య, సేన్నిరు కుప్పం శేఖర్,మధల బాలాజీ,కంట ఉదయ్,పత్తి మనీ,పుల్లయ్య,ప్రసాద్,గరికిపాటి చంద్ర,చక్రాల మురళి, తీగల భాను, తేజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.



వంగవీటి రంగా విగ్రహంతో బలిజనేతలు

## ఎస్ఎస్ సి మోడల్ పేపర్ బుక్లెట్ విడుదల



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో .సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ చేత తయారు చేయించిన ఎస్ఎస్ సి మోడల్ పేపర్ బుక్ లెట్ ను మండల విద్యాశాఖ అధికారులు, హై స్కూల్ ఉపాధ్యాయుల చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది.యూ టి యఫ్ ఉపాధ్యాయ సంఘం చే తయారు చేయబడిన అన్ని సబ్జెక్టులకు సంబంధించి ఒక పుస్తక రూపంలో ముఖ్యమైన ఎంపికలతో రూపొందించబడిన ఈ పుస్తకం తెలుగు ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడుతుందని ఎంఈఓ 1 %డ% 2 తెలియజేశారు.యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిపి ప్రకాష్ గారు మాట్లాడుతూ లిఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌లి ప్రతి ఏడాది కూడా విద్యార్థులు సులువుగా పాస్ అయ్యేవిధంగా, మంచి మార్కులు సాధించే విధంగా తక్కువ ఖర్చుతో ఈ మోడల్ పేపర్ బుక్ లెట్ ను తయారు చేసిందని, గాత ఏడాది పదవతరగతి పరీక్షలో అన్ని సబ్జెక్టులలో లి80శాతంలి మార్కులు పైగా యుటిఎఫ్ రూపొందించిన బుక్లెట్ నుండి రావడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ బుక్లెట్ కావలసినవారు స్థానిక యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులను సంప్రదించాలని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ఏపీఆర్ఎస్ ,ఏపీఎంఎస్, హైస్కూల్ ఉపాధ్యాయులు మరియు యుటిఎఫ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కార్డులు పంపిణీ- బియ్యపు పవిత్ర రెడ్డి



**శ్రీకాళహస్తీ, మేజర్ న్యూస్:**
ఆరోగ్యశ్రీ కార్డులను శ్రీకాళహస్తి పట్టణం 16,17,18 వవార్డు సచివాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా పవిత్ర రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వి ప్ల వా త్మ క మై న సంస్కరణలను ప్రవేశపెట్టరని ప్రతి ఇంటికీ ఆరోగ్య సేవలు అందేలా ప్రణాళికను రూపొందించి,పేదలు ఎవరూ వైద్యం నిమిత్తం అప్పుల పాలు కారాదనే ఉద్దేశంతో వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం గతంలో ఐదు లక్షలు ఉండే ఈ పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం మానవతా దక్పథంతో రూ.25 లక్షల వరకు పెంచిందన్నారు. క్యాన్సర్ వ్యాధిపై పరిమితి లేదని తెలిపారు. ఈ సువర్ణ అధ్యాయానికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని ,నూతనంగా రూపొందించిన ఫీచర్స్‌తో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను నేడు లబ్ధిదారులకు తాము అందజేశామని,. ప్రతి పేద కుటుంబం ఒక ఏడాది కాలంలో రూ.25 లక్షలు వరకు వైద్య సేవలు వరకు వైద్య సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్డులను సంబంధించి అధికారులు ఇంటి వద్దకే వచ్చి ప్రజలకు అందజేస్తారని తెలియజేశారు ,పేదోడి కష్టాన్ని అర్థం చేసుకుని నేడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబాన్ని ఆరోగ్యంగా చూడాలని ఉద్దేశంతో, నేడు ఆరోగ్యశ్రీ 25 లక్షలు వరకు పెంపుదల చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరపున పవిత్ర రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, పి.వి.ఆర్ గ్రూప్స్ అధినేత జనార్ధన్ పవర్, తిరుపతి జిల్లా వక్ఫ బోర్డ్ చైర్మన్ సిరాజ్ బాషా ,ఫరీద్, ఘోర, ఫజల్, గయాజ్, అస్లాం, లాల్ బాషా, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమము రఘునాయకుల దీన్నే మరియు కడప నత్తం గ్రామంలో బుధవారం జరిగినది.ఈ సందర్భంగా డాక్టర్ శాలిని,హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, ప్రధానమంత్రి సురక్షిత మాతృ అభియాన్, అనీమియా ముక్తభారత్, టీబీ ముక్తభారత్, జననీ సురక్ష యోజన గురించి వివరించారు మరియు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమము నందు గర్భవతులు బాలింతలకు రక్తపోటు మధుమేహ వ్యాధిగ్రస్తులకు రక్త పరీక్షలు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేయడం జరిగినది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల అధికారులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా..రక్తదానం మిన్న!

**- ఐ.ఆర్.ఎం కళాశాలలో రక్తదాన శిబిరం**

**కుప్పం, మేజర్ న్యూస్:**
అన్ని దానాల కన్నా.. రక్తదానం గొప్పదని కళాశాల చైర్మన్ బి.యం. దయానిది తెలిపారు.కుప్పం పట్టణంలోని గుడుపల్లి రోడ్డులో ఉన్న ఐ.ఆర్.ఎం కళాశాలలో బుధవారం బి.ఆర్.డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయుల కూడా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బి.యం. దయానిది మాట్లాడుతూ అన్ని దానాలకన్న రక్తదానం చాలా పవిత్రమైనది, ఉపయోగకరమైన ది అని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో రక్త దానం మనుషులను కాపాడుతుందన్నారు.రక్తదానం చేయడం ప్రాణాన్ని కాపాడడంతో సమానమని తెలిపారు. రక్తదానం చేసిన వారందరికీ పండ్లు పంచిపెట్టారు. కళాశాల అకాడమీక్ డైరక్టర్ డాక్టర్ వై.మధుసూధన్ రెడ్డి, బి.ఆర్.డి హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.



## ఆర్టీసీ గిఫ్ట్ స్కీము విజేతలు ముగ్గురికి బహుమతులు ప్రదానం



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు ఆర్టీసీ డిపో కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్టీసీ గిఫ్ట్ స్కీం పథకంలో నవంబరు నెలకు సంబంధించి ముగ్గురు విజేతలకు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ బహుమతులను ప్రధానం చేశారు.బుధవారం సత్యవేడు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ గిఫ్ట్ స్కీములో మొదటి విజేత శ్రీకాళహస్తికి చెందిన జి సురేఖ,రెండవ విజేత శ్రీనివాసులు,మూడవ విజేత వరదయ్యపాలెం చెందిన తేజస్సు డిపో మేనేజర్ వెంకటరమణ బహుమతులను అందించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ సత్యవేడు నుండి శ్రీకాళహస్తి మార్గంలో వెళ్తున్న సత్యవేడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సుల్లో ఆర్టీసీ గిఫ్ట్ స్కీమును ప్రవేశపెట్టామన్నారు.ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు వారు తీసుకున్న టికెట్లు వెనుక పేరు,ఫోన్ నెంబరు రాసి బస్సుల్లో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ లో వేయాలన్నారు.ప్రతి నెల మొదటి వారంలో బాక్స్ లోనే టికెట్లను తీసి లక్కీ డిప్ ద్వారా ముగ్గురు విజేతలను ఎంపిక చేస్తామన్నారు.ఎంపికైన విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి ఎన్ వర్మ, అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు,బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ శక్తి సంఘ సభ్యులుకు పనులు చూపించాల్సిన బాధ్యత మేట్లదే



**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న శ్రమ శక్తి సంఘ సభ్యులకు పనులు కల్పించాల్సిన బాధ్యత ఎఫ్ ఏ, మేట్లదని ఏపీ డి పద్మలత అన్నారు. బుధవారం మండలంలోని రాయల చెరువు పంచాయతీ కార్యాలయ ఆవరణలో మేట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేట్లు ప్రతిరోజు రెండుసార్లు హాజరుతో పాటు పనిచేస్తున్న ప్రాంతాల ఫోటోను యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని చెప్పారు 100 రోజులు పూర్తయిన వారికి వ్యవసాయ పొలాలు లో మామిడి తోటలకు రింగ్ ట్రంచస్ చేసే పనులు ఫీల్డ్ అసిస్టెంట్ దృష్టికి తీసుకువస్తే వారు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించిన తర్వాత పనులు ప్రారంభించాల్సి ఉంటుందని తెలిపారు అలాగే రైతులు మునగా, జామ, దానిమ్మ, రోజా పూల తోటలో పశుగ్రాసం తో పాటు పలు అనుసంధాన పంటలు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయని గుర్తు చేశారు. రైతులు ఫీల్డ్ అసిస్టెంట్ వివరాలు అందించాలని చెప్పారు అలాగే పొలాల చుట్టూ గాడులు తీయించుకునే అవకాశం ఉందన్నారు 2024.. 25 సంవత్సరం కు సంబంధించి గుర్తించిన కొత్త పనులకు తెలియజేశారు అనంతరం పలు సూచనలు సలహాలు ఇచ్చారు కార్యక్రమంలో రాయలచెరువు గ్రామపంచాయతీ ఉపసర్పంచ వెంకట ముని పంచాయతీ కార్యదర్శి విజయకుమార్ జెఈ మమత, టీఏ రమేష్, ఎఫ్ ఏ డిసోజ శ్రమ శక్తి సంఘం సభ్యులు మేట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.పి. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 2022 ను రద్దు చేయాలి

- పలమనేరు న్యాయవాదుల సంఘము డిమాండ్




**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఎ.పి. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 2022 ను రద్దు చేయాలని,జి.ఓ.యం.యస్.నెం.512, తేది: 01/11/2023ను రద్దు చేయాలని కోరుతూ పలమనేరు న్యాయవాదుల సంఘము ఆధ్వర్యంలో పలమనేరు ఆర్ డి ఓ కార్యాలయం ముందు బుధవారం నిరశన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం 31/10/2023 నుండి ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం 2022 ( 27/2023) 3 3 01/11/20235 చేసిందన్నారు. ఈ చట్టం ద్వారా రాష్ట్రంలోని మొత్తం స్థిరాస్తులకు శాశ్వత రిజిష్టరు, వివాదాల రిజిష్టరు, కొనుగోలు రిజిష్టరును రూపొందించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ చట్టం వలన ప్రస్తుతం వున్న సుమారు 30 రకాల రెవెన్యూ రికార్డులు కనుమరుగు కానున్నాయి. మండల స్థాయిలో లాండ్ టైటిలింగ్ అధికారులను నియమించనున్నారు. భూమి హక్కులను రిజిస్టరు వేసే బాధ్యత ల్యాండ్ టైటిలింగ్ అధికారులకు మాత్రమే ఉండబోతోంది. భూహక్కుదారు లెవరూ సివిల్ కోర్టులకు వెళ్లే అవకాశం లేకుండా జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ట్రిబ్యునల్స్ను, చివరిగా గౌరవ హైకోర్టును ఆశ్రయించాలని రాష్ట్రప్రభుత్వం పేర్కొందన్నారు. ఈ యాక్టు కారణంగా భూలావాదేవీలు ఎలక్ట్రానిక్ పద్ధతిలో జరిగే అవకాశం వుంది. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి చివరి జాబితాను బహిరంగంగా ప్రకటించిన అనంతరం రెండు సంవత్సరాల లోపు అభ్యంతరాలు తెలియజేయాలి. లేక పోతే గ్యారంటీ టైటిల్ కింద ప్రకటిస్తారు. ఈ చట్టం గౌరవ సుప్రీంకోర్టు తీర్పునకు పూర్తిగా విరుద్ధమన్నారు.ఈ చట్టం అమలు చేయడం వలన అమాయక ప్రజలకు, వ్యవసాయ రైతులకు, వ్యవసాయేతర భూముల యజమానులకు, ఇళ్ళ యజమానులకు, ఇళ్ళ ప్లాట్ల యజమానులకు తీవ్రంగా నష్టం జరిగే అవకాశం వుందని వాపోయారు. స్థానికంగా వున్న సివిల్ కోర్టుల పరిధిని తొలగించడం వలన భూహక్కుదారులు జిల్లా, రాష్ట్ర స్థాయి ట్రిబ్యునలన్ను, హైకోర్టులను ఆశ్రయించడానికి తీవ్ర వ్యయ, ప్రయాసలకు గురి కావాల్సి వస్తుందన్నారు. చాలా మంది తమ స్థిరాస్తులను, అన్యాయంగా కోల్పోయే ప్రమాదం వుంది. చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న 553 కోర్టుల పరిధిని కాదని, రాష్ట్రంలో 26 ట్రిబ్యునల్స్ ద్వారా పరిష్కరిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం సదరు యాక్టు, జి.ఓ.లపై పునఃపరిశీలించి రద్దు చేయాలని, గతంలో లాగానే స్థిరాస్తుల హక్కులపై స్థానిక సివిల్ కోర్టులకు పరిధి ఉండేలా చూడాలని, ప్రజల హక్కులను, ఆస్తులను, ప్రజాస్వామ్యబద్ధంగా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె లక్ష్మీపతి, ఎస్ బర్కత్, సీనియర్ న్యాయవాదులు పరమశివప్ప, గోపాలకృష్ణయ్య, సుబ్రహ్మణ్యం, రాజారెడ్డి, ఏజీపీ మోహన్ రెడ్డి, మాజీ ఏజీపీ ఎల్. భాస్కర్, పి ఆర్ లోకేష్,సంధ్య, గాంధీ,ే ఎక్ జాఫర్, వనజాక్షి, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా "ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాలు

- చిత్తూరు నగర కమిషనర్ డా. జె అరుణ



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాలను నగర పాలక సంస్థ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు పక్కాగా చేయాలని నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. బుధవారం "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం నిర్వహణపై వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాల నిర్వహణను సంబంధించి వార్డు స్థాయిలో ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. వార్డుస్థాయిలో జట్లకు సరిపోయేలా క్రీడాకారుల ఎంపిక పూర్తి చేయాలని, ఎంపిక చేసిన క్రీడా మైదానాల్లో క్రీడల నిర్వహణకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మైదానాల్లో ఏర్పాట్లను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ ఎక్కడా లోపాలు లేకుండా చూడాలన్నారు. క్రీడల నిర్వాహణకు సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ మానవహారం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణంలోని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్ల పైన ఆర్జీలు స్కూల్ నడిపించాలని లేకపోతే మీ అంత చూస్తామని హెచ్చరికలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. మీ బెదిరింపులకు అంగన్వాడి వర్కర్లు సిఐటియు సంఘం భయపడరని అన్నారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. అంగన్వాడి వర్కులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెండింగ్లో ఉన్న డి ఎ డి ఎ బిల్లు వెంటనే ఇవ్వాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన గ్రాడ్యుయేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ముని కుమారి, విజయ్ కుమారి, హైమావతి, ధనమ్మ రాధా, పద్మజా, లక్ష్మి, అన్నపూర్ణ, గంగులమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోవర్ కమిషనర్‌గా రమేష్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా రోవర్ కార్యాలయం కమిషనర్ గా శ్రీకాళహస్తి చెందిన టి.రమేష్ బాబు ఎన్నికయ్యారు. తిరుపతి కలెక్టరేట్ సమావేశం మందిరంలో బుధవారం తిరుపతి జిల్లా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించారు. జిల్లా విద్యాశాధికారి అధికారి వి.శేఖర్ ఎన్నికలు అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో శ్రీకాళహస్తికి చెందిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లు, ఉపాధ్యాయులకు చోటు లభించింది. జిల్లా రోవర్ కార్యాలయ కమిషనర్ గా టి.రమేష్ బాబు, ట్రైనింగ్ గైడ్ కమిషనర్‌గా సి. సావిత్రి, కమిషనర్‌గా పార్వతి, యూత్ కమిటీ చైర్మన్ గా షేక్ అజారుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శిగా విద్యాసాగర్, ట్రైనింగ్ కౌన్సిలర్లు గా సుబ్రమణ్యం, మురళి ఎన్నికయ్యారు. అదేవిధంగా యూత్ కమిటీ సభ్యులుగా ధనుష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఓ పక్క పాత్రికేయుడిగా పనిచేస్తూ మరో పక్క భారత్ అండ్ స్కౌట్ గైడ్స్ ద్వారా సామాజిక సేవ చేస్తున్న రమేష్ బాబు జిల్లా రోవర్ కార్యాలయ కమిషనర్గా ఎంపిక కావడంపై పలువురు అభినందనలు తెలియజేశారు.

## పచ్చని చెట్లు వాయు కాలుష్య నివారణకు మొదటి మెట్టు



**గంగవరం, మేజర్‌న్యూస్:** వాయు కాలుష్యాన్ని పూర్తిగా నివారించడానికి పచ్చని చెట్లు మొదటి మెట్టుగా పరిగణించవచ్చని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ఎమ్ రవీంద్రబాబు పేర్కొన్నారు. మండలంలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ వాయు కాలుష్య నివారణ దినోత్సవం పురస్కరించుకొని వాయు కాలుష్యం - కారణాలు ఫలితాలు దాని నిర్వహణ అనే అంశంపై జాతీయ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది,ఆ సదస్సులో ముఖ్య వక్తగా ఎస్వీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగంలోని సీనియర్ ప్రొఫెసర్ డా. ఎమ్ శ్రీమురళి ప్రధాన ఉపన్యాసాన్ని విద్యార్థులకు అందించారని కళాశాల కరస్పాండెంట్ ఎమ్ రవీంద్ర బాబు తెలిపారు.ప్రస్తుత ప్రపంచంలో వాయు కాలుష్యం ప్రధాన సమస్యల తయారైందని ఈ సమస్య నుంచి బయటపడడంలో ప్రభుత్వ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విద్యార్థులకుఅవగాహన కల్పించారు.మరియు కాలుష్యం వలన ఏర్పడుతున్న దుష్ఫలితాలను వాయు కాలుష్య కారకములను వివరించడంతోపాటు దాని నివారణకు తగిన మార్గాలను విద్యార్థులకు సూచించారు. ఈ సదస్సులో కళాశాల కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు తో పాటు చైర్మన్ ఎమ్ ఆర్ సునీల్, డైరెక్టర్ డా. రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ డా. లక్ష్మీకాంత్ రెడ్డి,ప్రెసిడెంట్ డా. సత్య ప్రభ,డా.శరవణిని, హెచ్ ఓ డి లు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 25 న కాణిపాకంలో హనుమాన్ చాలీసా పారాయణము

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆస్థాన మండపంలో ఈనెల 25 వతేది సోమవారం ఉదయం 7నుంచి సాయంత్రం వరకు చెన్నై కు చెందిన శ్రీ రామాంజనేయ సంకీర్తన మండలి వారిచే హనుమాన్ చాలీసా పారాయణము నిర్వహించడం జరుగుతుందని ఆలయ ట్రస్టుబోర్డు చైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమాన్ని పరిసర గ్రామాల ప్రజలు,భక్తులు,ఆలయ ఉభయదారుల్లు, పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మార్కెట్ లోకి కియా ఎలక్ట్రిక్ సూపర్ స్టార్ కారు




**తిరుపతి మేజర్ న్యూస్ :**

నగరం లోని హెూషి ఆటో ప్రవేట్ లిమిటెడ్ కియా కారు షోరూమ్ లో బుధవారం కియా ఈ వి 6ది ఎలక్ట్రిక్ సూపర్ స్టార్ కారు ను మార్కెట్ లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా షో రూం మేనేజింగ్ డైరెక్టర్ జగన్నాధ రెడ్డి మాట్లాడుతూ ఈ కారు లో అత్యాధునిక సదుపాయలతో విడుదల చేయడం జరిగింది అన్నారు. ఈ కారు బాటరీ కి 1,60000కిలోమీటర్లు వారంటీ ఇవ్వటం జరుగుతుంది అన్నారు. ఈ కారు ఎక్స షోరూం ధర 60.95 కలదని,5 రంగులలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ మేనేజర్ రాజ్ కుమార్,మేనేజర్ సోమలాల్ పాల్గొన్నారు. కారు బుకింగ్ కొరకు 86888 29739,92814 93688 సంప్రదించగలరు.

## శ్రీకాళహస్తి పట్టణం ఏడు గంగమ్మ ఆలయంలో కుంభం

**- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**

ఏడు గంగమ్మ జాతర ముగింపు తర్వాత జగన్మాత అధిపర శక్తి శ్రీ శ్రీ శ్రీ ఏడు గంగమ్మ దేవాలయంలో పెళ్లి మండపం గంగమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి కుంభం కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. ముందుగా ఏడు గంగమ్మలకు ధూప దీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు సమర్పించారు. అనంతరం గంగమ్మ తల్లికి కుంభం వేసి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెళ్లి మండపం గంగమ్మ కమిటీ సభ్యులు పొలస్వామి స్వర్ణ మూర్తి, పొలస్వామి షన్ముగం, సేన్నిరు కుప్పం శేఖర్, పగడాల రాజు, మగరాల గణేష్, పొలస్వామి కార్తికేయన్, ప్రభాకర్, పూర్ణ, సత్య జెట్టి, బాలా గౌడ్, బాలరాజు, శంకర్, వెంకట ముని, విజయ్, వంశి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ గంగమ్మకు కుంభం వేస్తున్న కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తొట్టంబేడు మహిళలచే ఎఫ్పిఓ ఏర్పాటు,

**తొట్టంబేడు మేజర్ న్యూస్:**



తొ ట్ట ం బే డ ు మండలం మహిళలుచే ఏర్పాటు చేయబడిన ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూపులు ద్వారా వ్యవసాయ అనుబంధ రైతు ఉత్పత్తిదారులు సహకార సంఘం లిమిటెడ్ గా ఏర్పాటు చేయడం జరిగింది, తొట్టంబేడు మండలంలొ మహిళలచే ఎఫ్ ఫీజీలు అనగా మహిళా రైతు సంఘాలు ఏర్పాటు చేయడం స్థానిక తొట్టంబేడు మండలం మండల సమాఖ్య కార్యాలయంలొ మండల ఏపీఎం అధ్యక్షతన జరిగింది, మహిళా సంఘాల లాగా ప్రతినెల పొదుపులు చేసుకుంటూ సమావేశాలు సక్రమంగా జరుపుకుంటూ పుస్తక నిర్వహిస్తూ వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలకు ఆర్థిక పరమైన చిన్నచిన్న అవసరాలు తీర్చుకొనుటకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలచే రైతు సంఘాలు ఏర్పాటు చేయాలని ఒకే రకమైన పంటలు పండించే వారిని మరియు ఒకే రకమైన వెజిటేబుల్స్ పండించే వారిని పాడి పశువులు పెంపకం దారులను గుర్తించి ఎఫ్ పి జి సంఘాలుగా ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క సంఘాలన్నీ కలిసి ఈరోజు మండల స్థాయిలో ఎఫ్ పి ఓ గా తొట్టంబేడు మండల వ్యవసాయ అనుబంధ రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం లిమిటెడ్ గా ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే వ్యవసాయ రాయితీలను పొందే దిశగా మండలంలో ఈ యొక్క మహిళా రైతు సంఘాలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయి ఈ కార్యక్రమంలో ఐదు మంది ఆఫీస్ బేరర్స్ ని ఎన్నుకోవడంజరిగింది,అధ్యక్షురాలుగా ఆమని, ఉపాధ్యాయురాలుగా సుస్మిత , కార్యదర్శిగా భారతి, ఉప కార్యద ర్శిగా వీరమ్మ, కోశాధికారిగా అరుణ ని ఎన్నుకోవడం జరిగింది, ఈ

# తెలుగు నేల దద్దరిల్లేలా...







**(మొదటిపేజీ తరువాయి)**

27న మొదలైన పాదయాత్రకు జగన్ ప్రభుత్వం సవాలక్ష అడ్డంకులు సృష్టించింది. పోలీసులను ఉసిగొల్పి కేసులు పెట్టించింది. అయినా మడమ తిప్పలేదు. నడక ఆగలేదు. అవాంతరాలు ఎన్నొచ్చినా యువగళం అప్రతిహతంగా ముందుకే సాగింది. జిల్లాలో రెండు విడతలుగా 19 రోజులు, 250 కిలోమీటర్ల దూరం లోకేశ్ నడిచారు. ఎక్కడకు వెళ్లినా జనం వేలాదిగా స్వాగతం పలికారు. ఉద్వేగపూరితంగా సాగిన ప్రసంగాలకు ప్రతిస్పందించారు. ఇలా 100.. 200 కిలోమీటర్ల మైలురాళ్లకు సాక్షీభూతంగా జిల్లా నిలిచింది. నేడు విజయనగరం జిల్లాలో పాదయాత్ర ముగింపు సభ సందర్భంగా జిల్లాలో యువగళం పాదముద్రలు..

**మైలురాళ్లు**

**100 కిలోమీటర్లు:** ఫిబ్రవరి 3వ తేది బంగారుపాళ్యం చేరడంతో పాదయాత్ర వంద కిలోమీటర్లకు చేరుకుంది. దీనికి గుర్తుగా పైలాన్‌ను ఆవిష్కరించారు.

ఇచ్చిన హామీ: కిడ్నీ రోగులకు అవసరమయ్యే డయాలసిస్ యంత్రాలను అందిస్తాం.

**200 కిలోమీటర్లు:** ఫిబ్రవరి 11న కార్వేటినగరం మండలం కత్తెరపల్లె.

ఇచ్చిన హామీ: అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఇక్కడ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తాం.

**అడ్డంకులు.. కేసులు :**

పాదయాత్ర తొలిరోజు కుప్పంలో జరిగిన బహిరంగ సభలో పోలీసులను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కించపరుస్తూ మాట్లాడారని 153 సెక్షన్ కింద కేసు నమోదైంది. బంగారుపాళ్యంలో ప్రచార రథం మీద నుంచి ప్రసంగించవద్దని అడ్డుకున్న పోలీసులు రథంతో పాటు సౌండ్ వాహనాలను సీజ్ చేశారు. అక్కడే ఓ మిద్దె బాల్కనీ పైనుంచి లోకేశ్ ప్రసంగించారు. ఇక్కడా అమరనాథరెడ్డి, పులివర్తి నాని, నారా లోకేశ్, దీపక్‌రెడ్డి మీద 353, 290, 188, 341 ఐపీసీ సెక్షన్ల కింద ఒక కేసు.. జయప్రకాష్ నాయుడు, జగదీష్, కోదండ యాదవ్ తదితర 11 మంది స్థానిక నాయకులపై 332, 307, 143, 341, 149 సెక్షన్ల కింద మరో కేసు నమోదు చేశారు. చిత్తూరు రూరల్ మండలం బీఎన్‌ఆర్‌పేట సర్కిల్‌లో బహిరంగ సభకు అనుమతులు కోరినా పోలీసులు నిరాకరించారు. డీఎస్పీ సూచన మేరకు సర్కిల్‌లో కాకుండా కాస్త దూరంలో లోకేశ్ స్టూల్ ఎక్కి మైకులో మాట్లాడారు. వాటినీ పోలీసులు లాక్కునే ప్రయత్నం చేశారు. లోకేశ్ సహా మరో నలుగురు నేతలపై 188, 441, 290, ఐపీసీ రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత మైకూ లాగేశారు. దీంతో జీడీనెల్లూరు నియోజకవర్గం నుంచి స్టూల్‌పైకి ఎక్కి మైకు లేకుండానే లోకేశ్ ప్రసంగించారు. పాదయాత్ర మరింత ముందుకు సాగేసరికి స్టూలునూ పోలీసులు లాగేశారు. దీంతో జనం మధ్య కిందనే నిలబడి మాట్లాడారు. పలమనేరు సభలో ప్రభుత్వం, మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే వెంకటేగౌడ మీద లోకేశ్, అమరనాథరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ వెంటనే వీరు మాట్లాడిన ప్రచార రథాన్ని పోలీసులు సీజ్ చేశారు. దీనిపై లోకేశ్ అక్కడే నిలబడి పోవడంతో తాత్కాలికంగా నోటీసులిచ్చి వదిలేశారు. నిబంధనలు ఉల్లంఘించారని ఏ1గా అమరనాథరెడ్డి, ఏ2గా లోకేశ్ మీద 342, 279, 188 సెక్షన్ల కింద కేసులు పెట్టారు. పులిచెర్ల మండలం కొత్తపేట సమీపంలో టీడీపీ నాయకులు టపాసులు పేల్చి లోకేశ్‌కు స్వాగతం పలుకుతుండగా పోలీసులు టపాసుల్ని స్వాధీనం చేసుకున్నారు. తిరిగి ఇచ్చేంతవరకు టీడీపీ నాయకులు పోలీసు జీపును కదలనివ్వలేదు. దీనికి సంబంధించి 188 రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్, 9బీ(1)(బీ) పేలుడు పదార్థాల నిరోధక చట్టం 1884 కింద ఇద్దరు కార్యకర్తలపై కేసులు పెట్టారు.

**అడ్డంకులు.. కేసులు** పాదయాత్ర తొలిరోజు కుప్పంలో జరిగిన బహిరంగ సభలో పోలీసులను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కించపరుస్తూ మాట్లాడారని 153 సెక్షన్ కింద కేసు నమోదైంది.

బంగారుపాళ్యంలో ప్రచార రథం మీద నుంచి ప్రసంగించవద్దని అడ్డుకున్న పోలీసులు రథంతో పాటు సౌండ్ వాహనాలను సీజ్ చేశారు. అక్కడే ఓ మిద్దె బాల్కనీ పైనుంచి లోకేశ్ ప్రసంగించారు. ఇక్కడా అమరనాథరెడ్డి, పులివర్తి నాని, నారా లోకేశ్, దీపక్‌రెడ్డి మీద 353, 290, 188, 341 ఐపీసీ సెక్షన్ల కింద ఒక కేసు.. జయప్రకాష్ నాయుడు, జగదీష్, కోదండ యాదవ్ తదితర 11 మంది స్థానిక నాయకులపై 332, 307, 143, 341, 149 సెక్షన్ల కింద మరో కేసు నమోదు చేశారు.



చిత్తూరు రూరల్ మండలం బీఎన్‌ఆర్‌పేట సర్కిల్‌లో బహిరంగ సభకు అనుమతులు కోరినా పోలీసులు నిరాకరించారు. డీఎస్పీ సూచన మేరకు సర్కిల్‌లో కాకుండా కాస్త దూరంలో లోకేశ్ స్టూల్ ఎక్కి మైకులో మాట్లాడారు. వాటినీ పోలీసులు లాక్కునే ప్రయత్నం చేశారు. లోకేశ్ సహా మరో నలుగురు నేతలపై 188, 441, 290, ఐపీసీ రెడ్‌విత్ 34 సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాత మైకూ లాగేశారు. దీంతో జీడీనెల్లూరు నియోజకవర్గం నుంచి స్టూల్‌పైకి ఎక్కి మైకు లేకుండానే లోకేశ్ ప్రసంగించారు. పాదయాత్ర మరింత ముందుకు సాగేసరికి స్టూలునూ పోలీసులు లాగేశారు. దీంతో జనం మధ్య కిందనే నిలబడి మాట్లాడారు. పలమనేరు సభలో ప్రభుత్వం, మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే వెంకటేగౌడ మీద లోకేశ్, అమరనాథరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ వెంటనే వీరు మాట్లాడిన ప్రచార రథాన్ని పోలీసులు సీజ్ చేశారు. దీనిపై లోకేశ్ అక్కడే నిలబడి పోవడంతో తాత్కాలికంగా నోటీసులిచ్చి వదిలేశారు. నిబంధనలు ఉల్లంఘించారని ఏ1గా అమరనాథరెడ్డి, ఏ2గా లోకేశ్ మీద 342, 279, 188 సెక్షన్ల కింద కేసులు పెట్టారు. పులిచెర్ల మండలం కొత్తపేట సమీపంలో టీడీపీ నాయకులు టపాసులు పేల్చి లోకేశ్‌కు స్వాగతం పలుకుతుండగా పోలీసులు టపాసుల్ని స్వాధీనం చేసుకున్నారు. తిరిగి ఇచ్చేంతవరకు టీడీపీ నాయకులు పోలీసు జీపును కదలనివ్వలేదు. దీనికి సంబంధించి 188 రెడ్ విత్ 34 ఐపీసీ సెక్షన్, 9బీ(1)(బీ) పేలుడు పదార్థాల **నిరోధక చట్టం 1884 కింద ఇద్దరు కార్యకర్తలపై కేసులు పెట్టారు.**

**యువనేత దాతృత్వం:**

పూతలపట్టు నియోజకవర్గం కాణిపాకపట్నం ఫ్లైఓవర్ వద్ద పాదయాత్ర సందర్భంగా కొబ్బరి బోండాలు అమ్ముకుంటున్న మస్తానీని లోకేశ్ పలకరించారు. బోండాలను కింద పెట్టుకుని అమ్ముకోవడం ఇబ్బందిగా ఉందని, తోపుడు బండి అందించి సాయం చేయాలని ఆమె కోరారు. ఆమెకూ ఫిబ్రవరి 15వ తేదీన ఆయన సిబ్బంది బండిని అందించారు. పూతలపట్టుకు చెందిన ఈమె, తోపుడు బండిని అక్కడే పెట్టి బోండాల వ్యాపారం చేస్తున్నారు. లోకేశ్ చేసిన ఈ గొప్ప సాయాన్ని జీవితంలో మరచిపోలేనని ఆమె చెప్పారు. శాంతిపురం మండలంలో పాదయాత్ర సందర్భంగా సైకిల్‌పై ఊరూరా తిరిగి కొబ్బరి బోండాలు అమ్ముకునే గంగాతిమ్మనపల్లెకు చెందిన నాగరాజు తారసపడ్డారు. అతడి వద్ద కొబ్బరి నీళ్లు తాగిన లోకేశ్.. అతడి కష్టాలు విన్నారు. 'సైకిల్‌పై కొబ్బరి బోండాల బరువుతో తొక్కలేకపోతున్నాను. నాకు తోపుడు బండి ఇప్పించి సాయం చేయండి' అని నాగరాజు కోరారు. రోజుల వ్యవధిలోనే లోకేశ్ పంపించిన తోపుడు బండిపై ప్రస్తుతం నాగరాజు వ్యాపారం చేసుకుంటున్నారు. 'సైకిల్‌పై కష్టపడకుండా బండి మీద బోండాలను అమ్ముకుని ఆనందంగా జీవిస్తున్నాను' అని ఆయన ఆనందం వ్యక్తంచేశారు.

## యస్టీయూ చౌడేపల్లి నూతన కార్యవర్గం ఎంపిక




**చౌడేపల్లి(మేజర్ న్యూస్)**

చౌడేపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎస్టియు మండల ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఎన్నికలలో మండల అధ్యక్షుడిగా లింగమూర్తి, ప్రధాన కార్యదర్శిగా వెంకట సుబ్బాచారి, ఆర్థిక కార్యదర్శిగా సుధాకర్ నాయుడు, గౌరవ అధ్యక్షులుగా బి ఎన్ ప్రకాష్, అసోసియేట్ అధ్యక్షులు ఏ.వి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా ఎన్.వెంకటస్వామి, పి.మోహన్,మహిళా అధ్యక్షులు శ్రీమతి భారతి, మహిళా కన్వీనర్ శ్రీమతి సుమిత్ర , కార్యదర్శులుగా కార్యదర్శులుగా డి. టి నాగరాజ, శ్రీమతి కే. రేఖ, శివశంకర్ రెడ్డి, బి. ఆనంద్, జిల్లా కౌన్సిలర్లుగా బీసా బత్తిని పురు షోత్తం, పెద్దినాయుని ఆంజనేయులు, కాసుల. శ్రీనివాసులు, టి. రామకృష్ణ, డి. నారాయణప్ప, జి.రవీంద్ర, కె .బాలాజీ, ఆర్. సురేష్ కుమార్, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా కూరిమి శ్రీనివాసులు, మైనారిటీ కన్వీనర్ గా డి. అఫ్రోజ్ భాష, సిపిఎస్ కన్వీనర్ గా విమోహన్ బి. మోహనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటామోహన్, జిల్లా అధ్యక్షులు దేవరాజుల రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మోహన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మదన మోహన్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు కడియాల మురళి, ముఖ్య అతిథులుగా చౌడేపల్లి మండల విద్యాశాఖాధికారి కేశవరెడ్డి ,చౌడేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజరెడ్డిపెద్దపంజాణి మండల అధ్యక్షుడు బాబు రెడ్డి, రామసముద్రం మండల అధ్యక్షులు అయూబ్ ఖాన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బుడ్డన్న, రాష్ట్ర నాయకులు ప్రభాకర్, శివరాత్రి వీరభద్రయ్య, అన్న సాగరం నటేశ్వరరావు, బట్టా దేవదానం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది.

## క్రిస్ మస్ హైటీ ప్రోగ్రాం

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:**

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము 2023 వ సంవత్సరమునకు సంబంధించి "క్రిస్ మస్ హైటీ ప్రోగ్రాం" ను 22వ తేదీన చిత్తూరు కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరం నందు సాయంత్రం 5 గంటలకు జిల్లా కలెక్టరు, చిత్తూరు ఆధ్వర్యంలో నిర్వహించబడును. కావున చర్చి ఉపాసకులు, క్రైస్తవ సోదర సోదరీ మణులు, విద్యార్థులు మొదలైన వారందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, కె. చిన్నా రెడ్డి, చిత్తూరు వారు ఒక ప్రకటన లో తెలిపారు.

### ఓటర్ల జాబితాకు సంబంధించి

## క్లైమ్ ల పరిశీలన వేగవంతం చేశాం

### జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:**

డిసెంబర్ 9 వరకు వచ్చిన క్లెయిమ్ లకు సంబంధించి క్షేత్ర స్థాయి లో పరిశీలన వేగవంతంగా జరుగుతోందని,2024 జనవరి 5 ఓటర్ల జాబితాలను విడుదల చేయడం జరుగుతుందని, 22వ తేదీన జిల్లా ఎన్నికల పరిశీలకులు రానున్నారని జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. రాజశేఖర్ తెలిపారు. బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో డిఆర్వో మీటింగ్ హాల్ లో ఆయన సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ డిసెంబర్ 9 వరకు వచ్చిన క్లైమ్ లను వేగవంతంగా పరిష్కారం చేయడం జరుగుతుందని అదేవిధంగా ఫారం 6 కు సంబంధించి దరఖాస్తులు నిరంతరం స్వీకరించడం జరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో ఈవీఎంలపై అవగాహన కోసం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని మండల స్థాయిలో కూడా పరిశీలించు కోవచ్చునన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో వివిధ దశలలో నిర్వహించబడుతున్నదని వివరించారు. ఎన్నికల జాబితాకు సంబంధించి పరిశీలకులు పోలా భాస్కర్ ఈనెల 22న జిల్లాలో పర్యటించనున్నారని 22 సాయంత్రం 4:30 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నుంచి డిసిసి అధ్యక్షులు భాస్కర్, పరదేశి, బిజెపి నుంచి అట్లూరి శ్రీనివాసులు, వైయస్సార్ కాంగ్రెస్ నుంచి ఉదయకుమార్, టిడిపి నుంచి సురేంద్ర కుమార్ సూపరింటెంట్ బ్యూలా పాల్గొన్నారు.

### సబ్ కా సాత్ సబ్ కా వికాస్ నినాదమే

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

### - బిజెపి నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**

1భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఫలాలను అర్హులైన పేదప్రజాలందరు సద్వినియోగం చేసుకోవాలని సంకల్ప లక్ష్యంతోనే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం. శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీకాళహస్తి రూరల్ మండలం చల్లపాలెం పంచాయతీ, వైస్సార్ బి. సి. కాలనీ పంచాయతీ, తొట్టంబేడు మండలం నందు పూడి పంచాయతీ పెన్నలపాడు పంచాయతీలలో విస్తృతంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం అధికారకంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ సెక్రటరీ, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశ్యం దేశంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ది పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ దేశం మొత్తం మీద ప్రారంభించారని కోలా ఆనంద్ కుమార్ ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వివరించారు. ఒక పథకానికి 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికి ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారంటీ వ్యాన్ వస్తున్నదని కోలా ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సెక్రెటరీ, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రెటరీ మరియు అసెంబ్లీ పార్టీ కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,




జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, సదరు కార్యక్రమం నియోజకవర్గ ఇన్చార్ ఎస్. వి. రమణ, మండల ఇంచార్జు కుప్ప ప్రసాద్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, కునాటి నాగరాజు, పూడి పంచాయతీ మాజీ సర్పంచ్ సత్తమనాయుడు, పేరుబోయిన ధర్మయ్య యాదవ్, ఓబీసీమోర్చా జిల్లా సెక్రెటరీ పెద్దపాలెం రవి అచ్చారి, ప్రధాన కార్యదర్శిలు మోదుగుల నాగరాజు, కందాటి మునిరాజు, పోలి సత్యనారాయణ, ఈదూరు సురేష్, పగడాల ప్రతాప్, కలపాటి మోహన్, చొక్కాని రవిచంద్ర, టి. చెంగల్రాయులు రెడ్డి, దొరబాబు, బీజేపీ సీనియర్ నేతలు కోట వెంకటేష్, సజ్జ హరీష్, తిరువిధుల రాజా నరసింహన్, పంచాయతీ సెక్రెటరీలు శివ కుమార్, శ్రీనివాసులు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం

### డాక్టర్ సురేష్



**కుప్పం మేజర్ న్యూస్:**

కుప్పం మున్సిపాలిటీలోని లక్ష్మీపురం వరదరాజస్వామి ఆలయంలో బుధవారం టీడీపీ, జనసేన నాయకులు 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేత డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ. యువగళం పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా నారా లోకేష్ ఎక్కడ వెనుకడుగు వేయకుండా పాదయాత్రను విజయవంతంగా ముగించారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కుప్పం నుండి ఇచ్చాపురం వరకు టీడీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

### ప్రజలకు ఆరోగ్యమైన వైద్యం అందించడమే జగనన్న లక్ష్యం

**గంగవరం మేజర్ న్యూస్డిసెంబర్ 20**



ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యవంతమైన వైద్యం అందించడమే జగనన్న లక్ష్యం అని పలమనేరు శాసనసభ్యులు వెంకటయ్య గౌడ పేర్కొన్నారు. మండల పరిధిలోని గంగవరం సచివాలయం-1 వద్ద "ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డుల" పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక గంగవరం సర్పంచ్ చంద్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు సీఎం జగనన్న ఎన్నో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలను వైద్య ఆరోగ్యశాఖలో తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రజలకు ఇకపై రూ.25లక్షల విలువైన వైద్యాన్ని పూర్తి ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవడం ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోటి వెంకటరమణ, మండల కన్వీనర్మోహన్ రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రహ్లాద, జడ్పిటిసి పార్వతి చంద్రప్ప, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గిరి రాజారెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, ఎంపిటీసీలు భారతిమహేష్, శ్రీధర్,బద్రి, అనిల్,బాలకృష్ణ, రామాంజులు,మండల అధికారులు, కార్యకర్తలు, ప్రజలుపాల్గొన్నారు.

### నారా లోకేష్ యువగళం పాదయాత్రతో

## తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యం

**- శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్ సి వి నాయుడు**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**



ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ , యువగళంను దిగ్విజయంగా పూర్తి చేయడం అభినందనీయమని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సివి నాయుడు ఒకరు ప్రకటనలో తెలిపారు,ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ ఒక్కచాన్స్ అని ప్రాధేయపడిన, జగన్ మోహన్ రెడ్డిని నమ్మి, ఓట్లేసిన పాపానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకాన్ని నిలువు దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. అడుగడుగునా అవినీతి, అరాచకం, వంచన, బాదుడు తప్ప ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి వల్ల ఒరిగిందేమని ప్రశ్నించారు. యువగళం ముగింపు సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ పునాదులు బద్దలు. 226 రోజులు 3136 కిలోమీటర్లు సాగించిన పాదయాత్ర రాష్ట్ర ప్రజానీకానికి భరోసా నింపిందన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**- శ్రీకాళహస్తి పట్టణం కమిషనర్ ఎం రమేష్ బాబు**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

శ్రీకాళహస్తి పురపాలక సంఘం ఎం.ఎం. వాడ ప్రాథమిక పాఠశాల కమిషనర్ ఎం. రమేష్ బాబు చేతులు మీదుగా పాఠశాల విద్యార్థులకు ఎం.ఎం.వాడ వస్త్యవ్యులు ఇ.లోకేష్, సాఫ్ట్ వేర్ ఇంజనీరు వారు విద్యార్థులకు ఆట వస్తువులు, మిఠాయిలు ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమం నందు కమిషనర్ ఎం. రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు కూడా నేర్చుకుంటే ఆరోగ్యవంతముగా మరియు ధృడముగా ఉంటారని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత విద్యలు నందు ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు బంగారు బాటలో ఉండాలని పిల్లలను దీవించడము జరిగినది. విద్యార్థులకు ఆట వస్తువులు అందించిన ఇ. లోకేష్ ను కమిషనర్ ఎం. రమేష్ బాబు అభినందించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.రవికాంత్, స్థానికులు ఇ. చంటి, పి. కిరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ విద్యార్థులతో శ్రీ కాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్

# ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023ను వెంటనే రద్దు చేయాలి

**: తిరుపతి న్యాయవాదుల సంఘం డిమాండ్**




**తిరుపతి, మేజర్‌న్యూస్ :** సామాన్యుడి స్థిరాస్తి పై నిర్ణయఅధికారం అధికారులకు కట్టబెట్టే ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023(యాక్ట్ 27 అఫ్ 2023)ను వెంటనే రద్దు చేయాలి అని తిరుపతి న్యాయవాదుల సంఘం (బార్ అసోసియేషన్)ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జి వెంకటకుమార్,ఉపాధ్యక్షులు టి. గోపీచంద్,ప్రధాన కార్యదర్శి యం మురళి,సభ్యులు బేదపూరి రవి తేజ,వేలు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని బిక్షాటన



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తల తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కథ తొమ్మిది రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్వేటి నగర్ ఎంపీడీవో కార్యాలయం నుంచి పురవీధుల్లో బిచ్చటన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించే సమయంలో అంగన్వాడీ కార్యకర్తలకు తమ సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు తమ సమస్యలు పరిష్కరించలేం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మమత, రాణి, సుగుణ, యువరాణి ,లక్ష్మీ నరసింహ, కార్వేటినగరం ఎస్ఆర్ పురం ,వెదురు కుప్పం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**కల్లూరు మేజర్ న్యూస్ :** నేటి సమాజంలో విద్యార్థినీ విద్యార్థులు రాబోయే తరంలో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంపీపీ సురేందర్ రెడ్డి అన్నారు. మంగళవారము మండల పరిధిలోని కల్లూరు, మంగళం పేట ,పులిచెర్ల ,కావేటి గారి పల్లి, ఎల్లంకి వారి పల్లి ,ఎర్రపాపి రెడ్డి గారి పల్లి హైస్కూల్ నందు మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం జరిగింది. వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరి గోవర్ధన్, పులిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమిటీ అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు తాతయ్య, సిద్ధరామయ్య నందవనం జూనియర్ కళాశాల అధ్యాపకులు సురేష్, శివగంగ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ షా వలి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్య ఎఫెక్ట్ రసీదులు ప్రత్యక్షం

**చౌడేపల్లి(మేజర్ న్యూస్) :**

మండలం లో దినసరి కూరగాయలు,తోపుడు బండ్లు , వ్యాపారస్తుల నుండి నామమాత్రపు ఫీజులతో గేటు వసూలు చేయడానికి గ్రామపంచాయతీ టెండర్లు ఆహ్వానిస్తుంటారు. నిర్వాహకులు టెండర్ ఎత్తుకున్నారు,గేటు వసూలు చేస్తున్నారు గాని వాటికి సంబందించిన రసీదులు మాత్రం ఇవ్వడం లేదని వ్యాపారస్తులు వాపోతున్నారు.ఎవరైనా వారపు సంతలో అంగడి పెడితే వందరూపాయలు సమర్పించుకోవాల్సిందే.ఎవరైనా వ్యాపారస్తులు నిర్వాహకులను గేటు చెల్లించిన తర్వాత రుసుం చెల్లిస్తున్నప్పుడు వ్యాపారస్తులు రసీదులు అడిగే హక్కు లేదా? ఇది పూర్తిగా మానవహక్కుల ఉల్లంగణ కాదా? ఈ విషయమై న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ వెంటనే సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేని యడల ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామని అన్నారు. ఈ సమస్య పైన స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు గేటు టెండరుదారులకు ఖచ్చితంగా రసీదులు ఇవ్వాలని తెలియజేశారు.కావున నేటి నుండి టెండరుదారు రసీదులు ఇస్తున్నారు.కాబట్టి సూర్య వార్తకు స్పందన వచ్చినందుకు వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## గేటు వసూలు చేస్తున్నారు రసీదులు ఇస్తున్నారు


1-4-2023 నుండి 31-03-2024 వరకు
చౌడేపల్లి పంచాయతి దినసరి మార్కెట్
లోడింగ్ అన్‌లోడింగ్ గేటు రశీదు

| | |
|---|---|
| బస్సు 1 కి | రూ. 60/- |
| 18,16 చక్రాల లారీ | 250/- |
| 12,14 చక్రాల లారీ | [illegible] |
| 10 చక్రాల లారీ | [illegible] |
| 6 చక్రాల లారీ | [illegible] |
| ఈచర్, 407 | [illegible] |
| లగేజి ఆటో, పెప్సీ ఆటో | రూ. 50/- |
| ట్రక్స్, టిలో, బొలేరో, ఎడ్లబండి | రూ. 100/- |
| ఆర్.సి, సర్వీస్‌వ్యాన్, ఆటో | రూ. 50/- |
| కూరగాయల గంప, పూలమూట, తట్ట | రూ. 30/- |
| ప్యాసింజర్ ఆటో, కాల్‌ట్యాక్సీ, పాలవ్యాను | రూ. 30/- |

కాంట్రాక్టర్ : వి. కిరణ్[illegible]

# ఎస్ఎస్‌సి మోడల్ పేపర్ బుక్లెట్ విడుదల



**బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సబ్జెక్ట్ ఎక్స్పర్ట్ చేత తయారు చేయించిన ఎస్ఎస్ సి మోడల్ పేపర్ బుక్ లెట్ ను మండల విద్యాశాఖ అధికారులు, హై స్కూల్ ఉపాధ్యాయుల చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగింది.యూ టి యఫ్ ఉపాధ్యాయ సంఘం చే తయారు చేయబడిన అన్ని సబ్జెక్టులకు సంబంధించి ఒక పుస్తక రూపంలో ముఖ్యమైన ఎంపికలతో రూపొందించబడిన ఈ పుస్తకం తెలుగు ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడుతుందని ఎంఈఓ 1 %డ% 2 తెలియజేశారు.యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిపి ప్రకాష్ గారు మాట్లాడుతూ లిఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌లి ప్రతి ఏడాది కూడా విద్యార్థులు సులువుగా పాస్ అయ్యేవిధంగా, మంచి మార్కులు సాధించే విధంగా తక్కువ ఖర్చుతో ఈ మోడల్ పేపర్ బుక్ లెట్ ను తయారు చేసిందని, గాత ఏడాది పదవతరగతి పరీక్షలో అన్ని సబ్జెక్టులలో లి80శాతంలి మార్కులు పైగా యుటిఎఫ్ రూపొందించిన బుక్లెట్ నుండి రావడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ బుక్లెట్ కావలసినవారు స్థానిక యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులను సంప్రదించాలని తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, కేజీబీవీ ఏపీఆర్ఎస్ ,ఏపీఎంఎస్, హైస్కూల్ ఉపాధ్యాయులు మరియు యుటిఎఫ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు






**తిరుమల మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.. ఇవాళ ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో పుందాపూర్ వ్యాసరాజ మఠం పీఠాధిపతి శ్రీ లక్ష్మేంద్ర తీర్థ స్వామీజీ , మాజీ టీటీడీ పాలక మండల చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ , మాజీ ఎంపీ చింతామోహన్ , సినీ నటి భువనేశ్వరి వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం వీరికి ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఉగ్రరూపిణిగా నడివీధి గంగమ్మ




**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** శక్తి స్వరూపిణి అయిన నడి వీధి గంగమ్మ ఉగ్రరూపిణిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్వేటినరు కార్వేటినరు గంగ జాతరలో వేడుకల్లో వేడుకల్లో భాగంగా మంగళవారం అర్ధరాత్రి అమ్మవారిని ఉగ్ర రూపినిగా అలంకరించి గ్రామ వీధుల్లో ఊరేగించారు. భాజా భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలు పలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నడుమ అమ్మవారు అమ్మవారు ఊరేగింపు కనులు పండ సాగింది. మహిళలు అమ్మవారికి కుంభాలు వేసి నైవేద్యం సమర్పించి భక్తులు సహస్ర నేత్ర కళాశాలను భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. ఆన్లైన్లో అమ్మవారికి అభిషేకం అర్చన విశ్రాంత ఉద్యోగులు, యువకులు చిన్నారులు శక్తి బండ తోటి మధుర దేవత మూర్తులు వేషధారణతో గావించి గ్రామంలో సందడి చేశారు. గ్రామ దేవత శ్రీ బంగారమ్మ గంగ జాతర వేడుకల్లో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించారు ఆలయం, గ్రామం చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. ప్రతి వీధిలోను వేపాకు తోరణాలు కట్టారు. చెన్నై, కర్ణాటక తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తుల అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, సీఐ సత్యబాబు ఎస్ఐ దస్తగిరి ఎటువంటి సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్ : 94416 65773
ఎస్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం